ANDHRA BHOOMI Phones: Editorial — 74603
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-509

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
డిస్ప్లేతో 240 కి.మీ. వరకు సెం.మీ. 13 1-50
కంట్రాక్టు 250 సెం.మీ. 12 కాలంకు ... 1-30
సంపెనీ, సెండర్లు, టెండర్లు, పోస్టు పోటీలు సెం.మీ ... 2-40
సంపెనీ అత్యావశ్యకాలు సెం.మీ. ... 1-60
వివరాలకు
మేనేజర్ టయిమ్ కెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వివాహముల కొరకు
అసలైన సిల్కు
బనారస్ చీరలు
మా వద్ద దొరుకును
ఆర్. ఆర్. గోపాల్
పత్తర్ గట్టి, హైదరాబాద్

111148

సంపుట 6 : సంచిక 218 ★ సికిందరాబాద్ 13-5-1966 శుక్రవారం ★ 4 పేజీలు: 8 పైసలు

వర్షాకాలంలో మిజోలు తిరిగి విద్రోహ చర్యలకు తలపడే ప్రమాదం

ప్రస్తుతం అడవులలో సమీక్కృతమవుతున్నారని లోక్ సభలో హోమ్ మంత్రి నందా ప్రకటన

పాకిస్తాన్ సేనల సమీకరణ దృష్ట్యా జాగ్రత్త చర్యలు

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ)

జమ్మూ-కాశ్మీర్ లో యుద్ధవిరమణ రేఖకు అవతలివైపు పాకిస్తాన్ సేనల పటాలపరం దాదాపు కాలంగా సాగుతున్నదని నేడు లోక్ సభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ వెల్లడించారు. ప్రభుత్వం జాగరూకతతో ఉన్నదని ఆయన హామీ ఇచ్చారు.

జాస్కెంట్ ఒప్పందాన్ని పురస్కరించుకొని కాశ్మీర్ లో కేవలం తగ్గింపు గురించి సభలో అరగంటపేపు పాటిన చర్చను శ్రీ చవాన్ ముగింపుచేస్తూ పరిస్థితి ఎప్పటికప్పుడు ప్రభుత్వం అన్నత స్థాయిలో పరిశీలిస్తున్నదని చెప్పారు.

ఇంతకుమించి ఎక్కువ వివరాలు తెలియ చేయజాలనని అన్నారు.

పాకిస్తాన్ సమీప ప్రాంతంలో పాకిస్తాన్ మంచి రోడ్డు నిర్మిస్తున్నదని తాని, దాని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోలేని అక్కడ జరగడంలేదని శ్రీ చవాన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జాస్కెంట్ ఒప్పందం క్రింద కేవల తగ్గింపుగురించి శ్రీ మధులిమాయే అందోళన వెలిబుచ్చగా అదక్ ప్రాంతంలో మన సైనిక పహరా పోలు జాస్కెంట్ ఒప్పందం వల్ల అవకాశమేమీలేదని రక్షణ మంత్రి అన్నారు.

కొన్ని సంఘటనల ఫలితంగా మరింత జాగరూకత అవసరమనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించినదనీ గూఢచారి శాఖ కార్యకలాపాలను మెరుగు పరచ వలసిన అవసరం ఉన్నదని అయన అన్నారు.

పరిస్థితిని ఎదుర్కోవడానికి ఏర్పాట్లుచేస్తున్నట్టు హామీ

న్యూఢిల్లీ, మే 12 (పి.టి.ఐ)

మిజో విద్రోహులు అడవులలో స్థావరాలు ఏర్పాటుచేసుకొంటున్నారని వర్షాకాలంరాగానే పరిస్థితిని ఉపయోగించుకొని ఘర్షణలు రెచ్చగొట్టే ప్రమాదంకలదని హోమ్ మంత్రి శ్రీ నందా లోక్ సభలో వ్యక్తపరిచారు.

మిజో విద్రోహులు మరో తిరుగుబాటుకు ఆయత్తమవుతున్నారని ప్రభుత్వానికి విశ్వాసం కుదిరినదా అని ఇండిపెండెంట్ సభ్యుడు డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ ప్రశ్నించగా "అందోళనకు అవకాశమైతే ఉందని హోమ్ మంత్రి అన్నారు.

పెయ్యిమందితో జాగా విద్రోహులు మరో తిరుగుబాటుకు ఆయత్తమవుతున్నారని ప్రభుత్వానికి విశ్వాసం కుదిరినదా అని ఇండిపెండెంట్ సభ్యుడు డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ ప్రశ్నించగా "అందోళనకు అవకాశమైతే ఉందని హోమ్ మంత్రి అన్నారు.

పెయ్యిమందితో జాగా విద్రోహులు పాకిస్తాన్ మండి మిజోజిలాలోనికి ప్రవేశించారన్న వార్తపై పాకిస్తాన్ హైకమిషనర్ తో అడిగినప్పుడు సమాధానమిస్తూ పట్టు కడిన అయుధాల్ని బట్టి చూస్తే విద్రోహులకు పాకిస్తాన్ సహాయం చేస్తున్నట్టు స్పష్టపడుతున్నదని, కైరా మండి వారికి సహాయం అందిస్తున్నట్టు మాత్రం చెప్పడం కాలేదని శ్రీ నందా అన్నారు.

బార్డర్ ప్రాంతంలో మిజోలు తలపెట్టగల విద్రోహ చర్యలను అణచి వేయడానికి కాశీల పక్క గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడమైనదని పరిపాలనా కేంద్రాలను అభివృద్ధి పరుస్తున్నారని కేంద్ర హోమ్ మంత్రి ప్రకటించారు.

"మిజో నేషనల్ ఫ్రంట్"తో వ్యవహారం తేల్చడానికి చాలా కాలం పడుతుందా అని కాంగ్రెసు పక్షనేత శ్రీ కాశీంద్రనాథ్ దరువా ప్రశ్నించగా ఎంతకాలమో చెప్పలేమగాని చాలా కాలమే పట్టవచ్చునని మాత్రం చెప్పగలనని శ్రీ నందా అన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ మధులిమాయే ఇచ్చిన కాల అల్టిమేటమ్ పోటీసుకు మంత్రి సమాధానం చెప్పుతూ పాకిస్తాన్ మండి వెయ్యిమంది వాగాలు మిజో జిల్లాలోకి ప్రవేశించినట్టు కూడా సమాచారం లేదన్నారు. ఇటీవలి కొన్ని మాసాలలో వాగాలు అంతకారీ సంఖ్యలో పాకిస్తాన్ లోకి ప్రవేశించినట్టు కూడా సమాచారం లేదని మంత్రి చెప్పారు. అయితే కొద్దిమంది వాగా విద్రోహులకు ఇతర వస్తువులగల వారికి తూర్పు పాకిస్తాన్ లోని కొన్ని కేంద్రాలలో శిక్షణనిస్తున్నట్టు మాత్రం వార్తలు వచ్చాయనీ. చిన్న చిన్న బృందాలుగా కొందరు వాగా విద్రోహులు బాగాలాండ్ లోకిని మిజో జిల్లా మీదుగా ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండవచ్చునని అయన అన్నారు.

మిజో జిల్లామీదుగా పాకిస్తాన్ లోకి ప్రవేశించడంలో వాగా విద్రోహులకు తోడ్పడగలమనుకుంటూ మిజో నేషనల్ ఫ్రంటు ప్రకటించినదనీ, ప్రస్తుత పరిస్థితి సంబంధనలో వాగా విద్రోహులు తమకు సహకరించగలరన్న వార్తలను కూడా మిజో ఫ్రంటు ప్రచారం చేస్తున్నదని హోమ్ మంత్రి చెప్పారు. మిజో వలంటీర్లు ధైర్యం చెడకుండా చూడటానికే ఫ్రంటు ఈ ప్రచారం సాగిస్తున్నదని ఆయన అన్నారు. వాగా విద్రోహులు మిజో జిల్లా వైపు వెళ్ళకుండా గట్టి నిఘా ఉంచామని, వాగాలు, మిజో విద్రోహులు చేతులుకలిపే ప్రమాదాన్ని నివారించడానికి తగుచర్యలు గైకొన్నామనికూడా ఆయన ప్రకటించారు.

వాగా విద్రోహులు పాకిస్తాన్ లోకి ప్రవేశించడం విషయం విద్రోహ కార్యకలాపాలతో జరిపిన చర్చలలో ప్రస్తావనకు రాలేదని. ఇతర స్థాయిలలో జరిగిన చర్చలలో మాత్రం ఈ విషయం ప్రస్తావనకు వచ్చినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సోషలిస్టు పక్షనేత శ్రీ సమతరాయ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భారత భూభాగంలో భాగాలను మిజోలను కలుపుకొని రెండు స్వతంత్ర రాజ్యాలు ఏర్పాటుచేయాలని పై పాకిస్తాన్లు ఖుటవన్నినట్టు కాశ్మీరేతర ఉన్నాయా అని అడిగినప్పుడు సమాధానమిస్తూ పట్టు కడిన అయుధాల్ని బట్టి చూస్తే విద్రోహులకు పాకిస్తాన్ సహాయం చేస్తున్నట్టు స్పష్టపడుతున్నదని, కైరా మండి వారికి సహాయం అందిస్తున్నట్టు మాత్రం చెప్పడం కాలేదని శ్రీ నందా అన్నారు.

మిజో జిల్లామీదుగా పాకిస్తాన్ లోకి ప్రవేశించడంలో వాగా విద్రోహులకు తోడ్పడగలమనుకుంటూ మిజో నేషనల్ ఫ్రంటు ప్రకటించినదనీ, ప్రస్తుత పరిస్థితి సంబంధనలో వాగా విద్రోహులు తమకు సహకరించగలరన్న వార్తలను కూడా మిజో ఫ్రంటు ప్రచారం చేస్తున్నదని హోమ్ మంత్రి చెప్పారు. మిజో వలంటీర్లు ధైర్యం చెడకుండా చూడటానికే ఫ్రంటు ఈ ప్రచారం సాగిస్తున్నదని ఆయన అన్నారు. వాగా విద్రోహులు మిజో జిల్లా వైపు వెళ్ళకుండా గట్టి నిఘా ఉంచామని, వాగాలు, మిజో విద్రోహులు చేతులుకలిపే ప్రమాదాన్ని నివారించడానికి తగుచర్యలు గైకొన్నామనికూడా ఆయన ప్రకటించారు.

వాగా విద్రోహులు పాకిస్తాన్ లోకి ప్రవేశించడం విషయం విద్రోహ కార్యకలాపాలతో జరిపిన చర్చలలో ప్రస్తావనకు రాలేదని. ఇతర స్థాయిలలో జరిగిన చర్చలలో మాత్రం ఈ విషయం ప్రస్తావనకు వచ్చినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సోషలిస్టు పక్షనేత శ్రీ సమతరాయ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భారత భూభాగంలో భాగాలను మిజోలను కలుపుకొని రెండు స్వతంత్ర రాజ్యాలు ఏర్పాటుచేయాలని పై పాకిస్తాన్లు ఖుటవన్నినట్టు కాశ్మీరేతర ఉన్నాయా అని అడిగినప్పుడు సమాధానమిస్తూ పట్టు కడిన అయుధాల్ని బట్టి చూస్తే విద్రోహులకు పాకిస్తాన్ సహాయం చేస్తున్నట్టు స్పష్టపడుతున్నదని, కైరా మండి వారికి సహాయం అందిస్తున్నట్టు మాత్రం చెప్పడం కాలేదని శ్రీ నందా అన్నారు.

కడప సమీపంలో ఇద్దరివద్ద నాటు బాంబులు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12

అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు నిర్బంధించగా వారివద్దగల 7 బాంబులు బయటపడ్డాయి. ఒక తుపాకి గుండ్లు గోళ్ళాలు కూడా వారివద్దగల లభించాయి.

ఒక ఊళ్ళో జాతర సమయంలో అనుమానాస్పదంగా తిరుగాడుతున్న ఈ వ్యక్తులను కొందరు గ్రామస్థులు బంధించి కడప సమీపంలోని ఒక గ్రామ మునసబువద్దకు తీసికెళ్ళి అప్పగించారు.

ప్రధానితో యుగోస్లావ్ రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ)

యుగోస్లావియా రాయబారి డాక్టర్ రాడివోజ్ ఇవాలిక్ నేడు ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకుని అరగంట సేపు సంభాషణలు జరిపారు.

అలెగ్జాండ్రియాలో ప్రెసిడెంట్ టిటో, ప్రెసిడెంట్ నాసర్ లతో చర్చలను గురించి యుగోస్లావియా రాయబారి ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది.

చర్చలలో విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ కూడా పాల్గొన్నారు.

ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా శిఖరాగ్ర సమావేశాన్ని గురించి కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది.

అగ్నిప్రమాద కారణాల దర్యాప్తునకు రెవెన్యూమంత్రి విజయవాడకు పయనం

హైదరాబాద్, మే 12 (యుఎన్ఐ)

నిన్న విజయవాడలో సంభవించిన అగ్నిప్రమాదాల గురించి స్వయంగా తెలుసుకొనడానికై రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. రామారావు కాసిరెడ్డి పోలీసు ఎస్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నబియార్ ఈ ఉదయం విజయవాడకు వెళ్లారు.

నిన్నటి అగ్నిప్రమాదంలో 18మంది మృతిచెందారు 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. మూడు వేల పూరి గుడిసెలు దగ్ధమైనవి. వాటిలో నివసిస్తున్న 20 వేల మంది నిరాశ్రయులయ్యారు. అగ్నిప్రమాద కారణాలు తెలియలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి విలేకరులకు తెలిపారు.

ప్రమాదంజరిగిన ప్రాంతాలలో పర్యటించి కారణాలను, పరిశీలించడానికి అగ్నిప్రమాద బాధితులకు వలసిన సహాయ వారికి వెంటనే అందేటట్టుచూడడానికి రెవెన్యూమంత్రిని, పోలీసు ఎస్పెక్టర్ జనరల్ ను విజయవాడకు పంపినట్టు ఆయన వెల్లడించారు. వారు ఇద్దరు రేపు ఇక్కడికి తిరిగివచ్చి అగ్నిప్రమాదంపై ఒకనివేదికను అందచేస్తారని ముఖ్యమంత్రి చెప్పారు. అగ్నిప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలకు బాధితులకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రెవెన్యూ మంత్రి ద్వారా సంతాప, సానుభూతి సందేశాలను పంపారు.

మూడేళ్ళలో రెండుసార్లు విజయవాడలో ఆకస్మిక అగ్నిప్రమాదాలు సంభవించడంపట్ల ముఖ్యమంత్రి విచారాన్ని వెల్లడించారు. 1964లో విజయవాడ పౌరులు కమ్యూనిస్టుపార్టీలో పర్వడిన చీలికల కారణంగా జాటిల్లిన అగ్నిప్రమాదం భీకరాన్నికలిగి మేలావలసి వచ్చింది

ప్రమాద బాధితులకు సహాయానికై చర్యలు

విజయవాడ మే 12 (పిటిఐ)

అగ్నిప్రమాదాలలో నష్టపడినవారికి సహాయం చేయడానికిగాను ఇక్కడ సిటి అన్న కమిటిని ఏర్పాటు చేసారు.

ధనరూపంలోనూ, వస్తురూపంలోనూ ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి కృష్ణాజిల్లా కలెక్టరు చర్యలు గైకొన్నారు.

అశ్రయం కోల్పోయిన ప్రజలకు స్కూళ్లు, కళాశాలల భవనాలలో తలదాచుకునే వసతి కల్పిస్తున్నారు.

నిన్నటి ప్రమాదాలలో గాయపడిన వ్యక్తులలో మరొకరు నేడు మరణించారు మృతులసంఖ్య ఇప్పుడు 22వరకు పెరిగింది

మెహతాపై హక్కుల తీర్మానానికి స్పీకర్ అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మే 12

నేడు లోక్ సభలో అరవై నిమిషాల తర్వాత సభ్యుడల తిరుగుబాటు పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతాపై హక్కుల తీర్మాన ప్రతిపాదనకు స్పీకర్ అనుమతి నిరాకరించారు.

కమ్యూనిస్టు పక్షనేత శ్రీమతి రేణుచక్రవర్తి ఇంకా ఇతరులు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ప్లానింగ్ మంత్రి పార్లమెంటుముందు చేయవలసిన ప్రకటనకు ప్రపంచబ్యాంకు ఆధ్వర్యం అనుమతి పొందడం పార్లమెంటును అవమానపరచడమని ప్లానింగ్ మంత్రి పార్లమెంటు హక్కులకు భంగకరంగా ప్రవర్తించారని శ్రీమతి రేణుచక్రవర్తి అన్నారు.

చర్చల అనంతరం ప్రకటన చేయడానికిముందు పరస్పర అభిప్రాయాలను పరిచూసుకోవడంఅవసరమేనని ఇందులో హక్కుల సమస్య ఏంలేదని స్పీకర్ అన్నారు

ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు 10 పనాయక దేశాల తరఫున మాట్లాడారని, ఆయన చర్చలలో అంగీకరించిన అంశాలను మళ్ళీ అదేలాగా వారికితెలియ చెప్పాలని. ఏది ఒప్పుకోవడానికై నా ముందు ఆ దేశాల అనుమతి పొందవలసి ఉంటుందని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

తప్పు పై ప్రధానికి, మంత్రివర్గ సభ్యులకు విశ్వాసం ఉన్నట్టున్నట్లు..... అని శ్రీ మెహతా ఏదో అనబోతుండగా సభలో పెద్ద గలభా జరిగింది.

ఆ తరువాత హక్కుల తీర్మానానికి అనుమతి నిరాకరిస్తూ స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

రాష్ట్రస్థాయిన ఆహార సంపత్సంఘం స్థాపన

జిల్లాకమిటీల నియామకానికి కలెక్టర్లకు ఆదేశాలు

హైదరాబాద్, మే12 (యు. ఎన్. ఐ)

ఆహారధాన్యాల పరిపాలనా పంపిణీని గూర్చి రాష్ట్రప్రభుత్వానికి సలహాలు యివ్వడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సలహాసంఘం మొక్కటాన్ని ఏర్పాటుచేసారు.

గత బడ్జెటు సమావేశంలో ముఖ్యమంత్రి చేసినవాగ్దానం మేరకు వివిధ ప్రతిపక్షసభ్యులతో ఈ సంఘం ఏర్పాటు జరిగింది

ఈ రాష్ట్రస్థాయి సలహాసంఘమేగాక జిల్లాలస్థాయిలోకూడా 10 మంది 12 మంది సభ్యులుగల కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లాకలెక్టర్లకు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి నేడు విలేకరులకు తెలిపారు.

జిల్లా కమిటీలకు కలెక్టరు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. జిల్లా పరిషత్తుల చైర్మన్లు ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు

జిల్లా స్థాయి ఆహార కమిటీలు మే నెలాఖరుకు లేదా జూన్ ఆరంభంలోపల పనిచేయడం ప్రారంభించగలవని జిల్లా కమిటీలు రాష్ట్ర సలహా సంఘంతో పన్ని హిత సంబంధాలు కలిగి ఉంటాయని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుతానికి ఆరుమాసాల పదవీకాల పరిమితితో ఏర్పాటైన రాష్ట్ర సలహా సంఘం తొలిసమావేశం జూన్ రోజ జరుగుతుంది.

ముఖ్యమంత్రితోపాటు సలహా సంఘంలో ఆహార రెవెన్యూ, ఆర్థిక, సహకారం శాఖ, సహకార శాఖ్యాశాఖల మంత్రులు కూడా సభ్యులుగా నియమితులైనారు ఇతర సభ్యులు: పి. పి. పి. అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, అసెంబ్లీలో అతిపాత కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి మితవాద కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు. జే. ప. పక్ష నేత మోజాత్మ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొంతులచన్న, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి.హయగ్రీవాచారి. తెలంగాణా కాంట్రాక్టర్ల ఎసోసియేషన్ శ్రీ ఎం. ఆనందం. రెవెన్యూబోర్డు సభ్యులు, ఆహార శాఖ్యాధికారి ప్రాంతీయ విభాగం మేనేజరు. పౌరసరఫరాల శాఖ డైరెక్టరు, కార్యదర్శి కూడా ఈ సంఘంలో సభ్యులు.

గస్తీదళంపై మిజో విద్రోహుల కాల్పులు

షిల్లాంగ్, మే 12 యుయన్ ఐ.పిటిఐ

మిజో విద్రోహులు సెంబీవద్ద గస్తీదళంపై నిన్న కాల్పులు జరిపారనీ, గస్తీదళం ఎదురు కాల్పులు జరిపినదని ఇక్కడ అధికారవర్గాలవారు చెప్పారు.

ఇది ఇలా ఉండగా పైఫాయ్ నుండి సుమారు 60 మంది మిజో విద్రోహులు వచ్చి, కళాశాల మిజో జిల్లా పరిషత్తులోని ధోలఖల్ గ్రామం పై గత పోమవారం కాల్పులు జరిపినట్టు చేడిక్కడ అధికారులుగా తెలియవచ్చినది. విద్రోహులు విపత్తకారకులుగా ఇళ్ళపై కాల్పులు జరిపారు.

విద్రోహులు గ్రామస్థుల గృహాలలో నుండి ఆహారధాన్యాలు, దుస్తులు, ఇతర వస్తువులను దోచుకొని పారిపోయారు. వారు ఒక గ్రామస్థుడిని కత్తితో పొడిచినట్టు కూడా వార్తలు తెలుపుతున్నాయి.

ఎన్నికల సంఘానికి అధిష్ఠాన వర్గం పేర్లు సూచించడం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12

కాంగ్రెసు ఎన్నికల సంఘానికి అధిష్ఠానవర్గం అధికారఅభ్యర్థుల జాబితా"ను సూచించదని ఇక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చినది.

కేంద్ర ఎన్నికల సంఘానికి గాను బొంబాయిలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఐదుగురు సభ్యులను ఎన్నుకొనవలసి ఉన్నది. అధిష్ఠానవర్గం కొందరు అభ్యర్థుల జాబితాను సూచించవచ్చునని కొన్ని పత్రికలలో ఊహాగానాలు వచ్చాయి. ఐతే ఇది నిజం కాదని తెలుస్తున్నది.

ఇప్పుడున్న కామరాజ్ సభ్యులు ఎన్నిక కానున్న ఐదుగురు సభ్యులను పార్లమెంటరీబోర్డుగా వ్యవహరిస్తారు. కానున్న జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే విషయంలో తుది అధికారం ఈ బోర్డుకు ఉంటుంది

కామరాజ్ సభ్యులు చిరు: శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ అజీజ్ పాషా శ్రీ పి. వి. చవాన్. శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్,

పార్లమెంటరీబోర్డుకు పోటీ చేసే విషయమై కాంగ్రెసు కంటా ఎటూ తేల్చుకోలేదనీ మిత్రులు కోరితే పోటీ చేస్తానని ఉన్నదని శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయం వ్యక్తపరిచారు

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రంలో రెండు వారాలు గడుపుతారు. మే 19వ తేదీన ఆయన తిరుపతిలో అన్నదేవోత్సవం జరుపుకొంటారు. (ఆయన కొన్ని సంవత్సరాలుగా ఇలా వెంకటేశ్వరస్వామి పన్నిధిలో అన్నదానం గడుపుతున్నారు)

అనంతరం బొంబాయి వెళ్ళి ఎ.ఐ.సి.సి సభలలో పాల్గొంటారు.

తీవ్రమైన పోటీ జరిగే సూచన

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఎన్నికలకుగాను నేడు ప్రకటించిన నామినేషన్లనుబట్టి వివిధ పదవులకు పోటీ తీవ్రంగానే ఉండవచ్చునని అనిపిస్తున్నది.

ఇద్దరు ఉపనాయకులు (లోక్ సభ నుండి ఒకరు, రాజ్యసభనుండి ఒకరు), ముగ్గురు కార్యదర్శులు (ఇద్దరు లోక్ సభనుండి, ఒకరు రాజ్యసభనుండి). ఒక కోశాధికారి, 24 మంది కార్యవర్గ సభ్యులను (16 మంది లోక్ సభనుండి, ఎనిమిది మందిని రాజ్యసభనుండి) ఎన్నుకోవడానికిగాను పోలింగ్ మే 17వ తేదీన జరుగుతుంది.

ప్రకటించిన నామినేషన్ల ప్రకారం ఇప్పటి ఉపనాయకులు ఇద్దరు-శ్రీ కేశవదేవ గోపాలరెడ్డి. శ్రీ ఎస్. ఎమ్. ఘోష్. ముగ్గురు కార్యదర్శులు-శ్రీ కె. పి. పంత్, శ్రీ పశుపతిమిశ్రా శ్రీ ఎస్. శ్రీరామారెడ్డి మళ్ళీ ఆ పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు.

ఉపసంహరణల అనంతరం అభ్యర్థుల తుది జాబితాను శనివారం హోమంత్రి పాయంత్రం ప్రకటిస్తారు.

కార్యవర్గానికి సభా నాయకుడైన (మిగతా శేష పేజీలో)

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన ప్రాముఖ్యాన్ని గుర్తించినట్టు ప్రధాని ఇందిర హామీ

న్యూఢిల్లీ, మే 12 పి.టి.ఐ.,యు ఎన్.ఐ

ఆంధ్రప్రదేశ్ లో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ తమకు కలుసుకున్న ఆంధ్ర ఎంపీల ప్రతినిధివర్గంతో చెప్పినట్టు తెలుస్తున్నది.

ఐదవ ఉక్కు కర్మాగారం స్థాపనపై తుది నిర్ణయం గైకొనేటప్పుడు ప్రతినిధివర్గ సభ్యుల మాటనలన్నిటినీ దృష్టిలో ఉంచుకోగలమని ఆమె చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కు చెందిన 17 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానిని కలుసుకొని, ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్నంలో నెలకొల్పాలనికోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు ప్రతినిధివర్గ సభ్యులందరూ కాంగ్రెసు పార్టీవారు.

పెనుకబడిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటనీ, కేంద్ర ప్రభుత్వఆధ్వర్యం క్రింద నెలకొల్పే పరిశ్రమలలో, ఉక్కు భారీ పరిశ్రమను కూడా ఆంధ్రలో నెలకొల్పలేదనీ ఆ మెమొరాండంలో చెప్పారు. విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పినట్టయితే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందగలదని కూడా అందులో పేర్కొన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు విశాఖపట్నం పద్ధతన్న అనుకూల పరిస్థితులను మెమొరాండంలో వివరించారు.

ఆహార ధాన్యాలను అధికంగా పండించే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటైనప్పటికీ కూడా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు లేకపోలేదనీ, తగినంతపోయిన కార్యక్రమం అమలు జరపకపోతే తీవ్రస్థాయిలో పర్వడిన పరిస్థితి ఆ ప్రాంతాలలోకూడా పర్వడగలదని ప్రతినిధివర్గ సభ్యులు చెప్పారు.

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై తుది నిర్ణయం గైకొనడంలో కాలయాపనవల్ల ప్రతిపాదాలు ఈ సమస్యపై అందోళన జరుపుతున్నవని ప్రతినిధివర్గ సభ్యులు ప్రధానితో చెప్పారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ పి. వెంకటసుబ్బయ్య నాయకత్వం వహించారు

సువాసనను, తాజాదనాన్ని పూర్తిగా కాని వచ్చుటకు, మీ సంతృప్తి కారకు మేరైన వర్జీనియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి.
చిట్టచివరి వరకూ మంచిది!
Panama 20
CIGARETTES
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

పంచాంగం

శుక్రవారం మే 13

స్వస్తిశ్రీ జాంద్రమాన వికారి నామ సంవత్సర వైశాఖ కృష్ణ అష్టమి ఉదయం గం. 5-59 నిముల వరకు తదుపరి నవమి ధనిష్ఠ ఉదయం గం. 10-31 నిముల వరకు. తర్వాత శతభిషం వర్జ్యం సాయంత్రం గం. 6-26 నిముల నుండి గం. 8-24 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము క్షౌరకర్మ సంబంధ విషయములకూ గృహప్రవేశ యత్నము మార్పులకూ, వ్యాపార ఉద్యోగములకూ, ప్రయాణములకూ శుభం కాదు.

మధ్యాహ్న, సాయం సమయములు వ్యాపార సంబంధమైన విషయములకు, సంగీత, నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, శుభము కాదు.

వ్యాపార రంగం; వెండి మాలలు, మాసెంగలు యథాతథంగా మండును. బంగారము, వస్త్రి అనవసర స్టాకులు చేస్తే ధరతగ్గును.

ఆంధ్రభూమి

శుక్రవారం 13, మే 66

హృదయవిదారకమైన అగ్నిప్రమాదాలు

విజయవాడలోనూ, పరిసర గ్రామాలలోనూ రెండు మూడు రోజులలో వరసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు హృదయ విదారకమైనవని వర్ణించి వంత మాత్రాన వేలాది వ్యథిత జీవుల శోకానికి ఉపశమనం కలగదు. ఇళ్లు వాకిళ్లు గడ్డివాములు పశువులు మొదలైనవి దగ్ధమవడమే కాదా శరమనుకుంటే ముమారు 21 మంది మనుష్యుల నిండు ప్రాణాలు నిలువునా అగ్నికి ఆహుతి అవాయంటే అంత కన్న దారుణాన్ని ఊహించడం కష్టం పెనమలూరు గ్రామం అగ్నిప్రమాదంలో అటుకురు స్త్రీలు అంత నిస్సహాయంగా నిలువునా దగ్ధమవడం ఎటువంటి పరిస్థితులలో జరిగింది?

అగ్ని చెలరేగిన వెంటనే బాళ్లను రక్షించగలిగే మనుష్యులే చుట్టుపక్కల కరువయారా? లిప్తపాటులో అంతా జరిగిపోయిందని సంజాయిషీ చెప్పడం అసందర్భం. ఇళ్లలో నుండి ఆ అభాగ్య స్త్రీలు వెంటనే బైటకు ఎందుకు రాలేకపోయారు? అస్తి పోతేపోయింది, నిస్సహాయ స్త్రీలనూ పిల్లలనూ బైటకు తీయగలిగేవారు చుట్టుపక్కల లేనేలేరా? లేక మన సమాజంలో సాంఘిక చైతన్యం పూర్తిగా కొడిగట్టిపోయిందా? పెనమలూరు అనేది కుగ్రామం కాదు. అది ఇంచుమించు విజయవాడలో పెనవేసుకున్న సిబారు. ఆధునిక సౌకర్యాలన్నీ ఉన్నాయి.

ఎక్కడో ఏదో లోపం ఉంది. పూర్తిగా విధివిలాసం అనడానికి వీలులేదు. సాంఘిక చైతన్యం తప్పకండా నీరసించింది. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనడంలో ప్రభుత్వపు ఏర్పాట్లు అధ్వాన్నంగా ఉండిఉండాలి. నిష్పాక్షికమైన విచారణ జరిపించడం అవసరం.

వేసవి ఎండ ఎంతగా మండిపోతున్నదో, వస్తువుల ధరలు అంతకంటె రెట్టింపు మండిపోతున్నాయి. అన్ని విధాలా అసాధారణ పరిస్థితులలో జీవిస్తున్న ఈ దేశంలో, కాచుచవకగా ఉన్నదీ, విలువ లేనిదీ మనిషి ప్రాణం ఒక్కటే. క్రమంగా జాతి హృదయం మొద్దువారుతున్నది. రకరకాల ప్రమాదాలలో మనుషులు నికృష్టంగా మరణిస్తున్నట్లు అనునిత్యం వార్తలు వెలువడుతూంటే, ఎన్ని విషాదాలకని హృదయం అనుస్పందిస్తుంది? రానురాను ఉదాసీనత ఎక్కువై నిర్లిప్తభావం ఏర్పడుతుంది. అగ్నిప్రమాదాలలో ఆహుతి అవడం వారం దరూ వేరవారు, అదుపల్లమన సోషలిస్టు సమాజంలో వాళ్లు కేవలం అంకెలుగానే పరిగణింపబడతారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలోని వెక్కు గ్రామాలనుండి అగ్ని ప్రమాద వార్తలు వచ్చాయి. అసైనప్టం కలిగింది? గృహాలనూ, జీవనోపాధి వస్తు పంచయాన్ని కోల్పోయిన వారికన్నీళ్ళను తుడిచే కరుణాళువులెవరు? ప్రాణనష్టంమాత్రం విజయవాడ, పరిసర ప్రాంతాల నుండి వినరావడం దారుణం.

ఇంచుమించు ప్రతి సంవత్సరమూ తప్పనిసరి ప్రతిసరి వ్రత విధానం వలె విజయవాడలో అగ్నిప్రమాదాలు జరుగుతాయి. అంత అనుభవం తర్వాత, నివారణకు అధికారులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తలేమిటి? ఈ సమస్య గురించి ఎవరూ సమగ్రంగా ఆలోచిస్తున్నట్లు లేదు. మొట్టమొదట పరిశీలించవలసింది అగ్నిమాపక దళాల వ్యవస్థ. అందులోని ఆఫీసర్లూ, సిబ్బందీ, అత్యంత సమర్థులని అంగీకరిద్దాము. అతే—విజయవాడ వంటి పట్టణంలోనే చాలినన్ని వాహనాలూ, అవసరమైనంత మంది సిబ్బందీ, అధికారులూ లేరని రుజువవుతున్నది.

ఎంత విస్తీర్ణానికి, లేదా జనానికి గృహాలకు ఒక అగ్నిమాపక దళం కేంద్రం ఏర్పాటు చేశారు? మొన్నటి సంఘటనలలో ఏకకాలమందు పదకొండు గ్రామాల నుండి ఫైరింజన్లకు పిలుపు వచ్చింది. అన్నిచోట్లకూ వెళ్ళడం విజయవాడ దళానికి అసాధ్యమే. ఏలూరునుండి కూడా దళాన్ని పిలిపించవలసివచ్చిందట. అయ్యవచ్చేవరకూ అమావాస్య అగుతులదా? ఈలోపుగా ఇళ్లు సంపూర్ణంగా దగ్ధమవుతాయి.

శకటాలూ, సిబ్బందీ ఉన్నా, గ్రామాలలో—ఆ మాటకొస్తే పట్టణాలలో—మంటలార్పడానికి నీరు ఉండదు. అదీ మన నికృష్ట స్థితి! అనేక విషయాల్లోయింకా మనం ఒక శతాబ్దం వెనుకబడి ఉన్నాము! ఎన్ని ప్రణాళికలు అమలు జరిపినా ఏం ప్రయోజనం?

కొత్త సంపద సృష్టించుకోలేకపోతే ఫర్వాలేదు—ఉన్న సంపదనైనా అగ్నినుండి కాపాడుకోలేమా? రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా మేలుకుని అగ్నిమాపక దళాల సంఖ్యనూ, సిబ్బందినీ పెంచడానికి ఏర్పాట్లు చెయ్యాలి. వాటికోసం ప్రతి గ్రామంలోనూ నీటివనరులు కల్పించాలి. లేదా, ప్రత్యామ్నాయ పదార్థాలతో అగ్నిని చల్లార్చే పద్ధతులను ప్రవేశపెట్టాలి. అగ్నిప్రమాదాలనేవి ముందుగా చెప్పిరావు. బహుశా ప్రపంచంలోని ఏ దేశమూ ఈ సమస్య విషయంలో యింత నిస్సహాయంగా ఉండదు.

విజయవాడ బాధితుల సమస్యను ప్రయివేటు సంస్థలు పూర్తిగా ఔదార్యానికి వదిలిపెట్టకుండా తక్షణ సహాయాన్ని అందించడం ప్రభుత్వపు కర్తవ్యం.

లోక్‌సభలో కొద్ది సేపు గలభా

న్యూఢిల్లీ, మే 11 (పిటిఐ)

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలనే విషయమై ప్రశ్న వేయవలసిన సభ్యుడు లేకపోయినప్పటికీ ప్రశ్నకు సమాధానం చెప్పించాలని ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించడంతో నేడు లోక్‌సభలో కొద్దిసేపు గలభా జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం ఇకకొద్ది సేపటిలో ముగుస్తుందనగా పైన పేర్కొన్న ప్రశ్న వేయవలసిన సభ్యుడు శ్రీ డి. పి. శర్మ సభలో లేకపోయినప్పటికీ ఆ ప్రశ్నకు మౌఖిక సమాధానం చెప్పించవలసిందిగా కొందరు సభ్యులు స్పీకరును కోరారు.

సభ్యుడు సభలో లేరుగనుక మంత్రి స్వయంగా సమాధానం చెప్పడానికి ముందుకువస్తే తప్పించి రాని సమాధానం చెప్పించడానికి సభా నిబంధనలు అనుమతి నివని స్పీకర్ శ్రీ హుకమ్ సింగ్ వివరించారు.

ప్రశ్నలోని విషయం ముఖ్యమైనది గనుక మంత్రి ఎలాగైనా సమాధానం చెప్పాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

ప్రశ్న వచ్చే సమయానికి శ్రీ డి. పి. శర్మ "కావాలని" లాబీలకు వెళ్ళిపోయారని ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన అవసరం లేకుండా చేయడమే అయినా ఉద్దేశమని శ్రీ ద్వివేది ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రభృతులు ఆరోపించారు.

తన ప్రశ్నవచ్చే సమయం కాటాక్ లోపలకు వచ్చిన శ్రీ శర్మ తాను కావాలని లాబీలలో ఉన్నట్టుకొందరుసభ్యులు చేసిన ఆరోపణను ఖండించారు.

శ్రీ మహావీర్ త్యాగి: ఆయన సిగరెట్టు తాగడానికి వెళ్లారు

ఎవరైనా కావాలని సభనుండి కొంచెం సేపు వెళ్ళిపోయినప్పటికీ అలా ఎందుకు వెళ్ళిపోయారని అడిగే హక్కు తనకులేదని స్పీకరు ఖరాకండీగా చెప్పారు.

నేషనల్ రబ్బర్ ఫ్యాక్టరీ విస్తరణకు చెక్ రుణసహాయం

బొంబాయి, మే 11

నేషనల్ రబ్బర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీకి చెందిన ఫ్యాక్టరీలో గత సంవత్సరం ఉత్పత్తి బాలాపరకు పెరిగినది

ఫ్యాక్టరీ విస్తరణకు అవసరమైన స్థలం సేకరణ ఏర్పాట్లన్నీ పూర్తయినవి. రిక్లెయిమ్ రబ్బరు తయారీకి సంబంధించిన యంత్రాలదిగుమతికి లైసెన్సు లభించినది. ఈ యంత్రాల భాగాలు కూడా మనదేశానికి రవాణా చేయబడినవి.

పంజా బెల్టులు వి-బెల్టులు తయారు చేసే యంత్రాల విస్తరణకు అవసరమైన పరికరాలు దిగుమతికికూడా లైసెన్సు లభించినది. ప్రభుత్వం ఈ సందర్భంలో మరొక లైసెన్సుకూడా జారీచేయవున్నది.

సైకిల్ టైర్ల ఉత్పత్తి విభాగం విస్తరణ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించడమేగాక ఈవిషయంలో ఉద్దేశప్రణాళికనుకూడా జారీచేసినది.

ఈ పథకం అమలుకు అవసరమైన యంత్రాల కొనుగోలుకు చెకొస్లవేకియాకుచెందిన చెకొస్లోఎక్స్‌పోర్ట్స్‌కంపెనీ దీర్ఘకాలిక పద్ధతిపై రుణం సమకూర్చుతున్నది. ఈ రుణాన్ని రూపాయలలో తిరిగి చెల్లించవచ్చు వడ్డీ వగైరా బాలుగున్నర శాతం మాత్రమే.

కలకత్తా.- నేషనల్ రబ్బర్ ఉత్పత్తి దాన్లు సంస్థకు చెందిన కాలా మ్యాన్యుఫాక్చరింగ్ లో పై విషయాలతోపాటు పెట్టుబడులకు సంబంధించిన భాయాచిత్రాలు పైర్ రిక్లేమింగ్ మేనేజిమెంట్ విషయాలపై నిపుణులు వ్రాసిన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. కాలా దార్లు ఈ బుల్లెటిన్ ప్రతులను నేషనల్ రబ్బర్ ఉత్పత్తిదార్లు సంస్థ శాఖలవద్ద ఈ సంస్థ డీలర్లవద్ద దొరకవచ్చును.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల పరిశీలనకు అమెరికా నిపుణులు

వచ్చే నెలాఖరులో ఇండియా పర్యటన

జామిల్టన్, మే 12 (రాయిటర్)

అవసరమైనంత మేరకు విద్యుచ్ఛక్తిని సమకూర్చుకోవడంలో ఇండియాకు తోడ్పడే నిమిత్తం గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను రూపొందించడంలో నిపుణులైన ముగ్గురు అధికారులతో కూడిన అమెరికా బృందం వచ్చేనెలాఖరులో న్యూఢిల్లీ వెళ్ళనున్నట్టు అధికార వర్గాలవారు తెలిపారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల అమలుకు ఇండియాలోకల వనరులను అమెరికా ప్రభుత్వం తరచుగా పరిశీలించడానికి అమెరికా సంస్థ అంగీకరించింది. ఆ సంస్థ ఇప్పుడు ఈ ముగ్గురు నిపుణులను ఇండియాకు పంపుతున్నది

గ్రామీణ సహకార సంఘాలద్వారా ప్రయోగాత్మక రీతిలో విద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పడానికి రెండు మూడు రాష్ట్రాలలో ఈ బృందం పర్యేక్షరుపుతున్నది. అంతకుముందు ఏడు రాష్ట్రాలలో పర్యటిస్తుంది మొత్తం ఈ పర్యటన పది మండి [illegible] జరుగుతుంది.

అమెరికాకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం [illegible] వర్తమాన వేళలలో [illegible] పథకాలను పరిశీలనలు జరిగాయి

నదీజలాల వివాద పరిష్కారానికి కేంద్రమంత్రి కృషి

త్వరలో ఆంధ్ర, మైసూర్ ముఖ్యమంత్రులతో చర్చలు జరపనున్నట్టు లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ, యుఎన్ఐ)

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించడానికి యత్నిస్తున్నట్టు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు

కృష్ణా గోదావరి నదీజలాల వివాదం పై ఆంధ్రప్రదేశ్ మైసూర్ ముఖ్యమంత్రులతో చర్చలు జరిపే నిమిత్తం త్వరలో ఆ రాష్ట్రాలను సందర్శించనున్నట్టు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో చెప్పారు.

సహకార ఆర్థిక విధానం ప్రాశస్త్యం

చీరాల సాంస్కృతిక సంస్థ సమితి శిబిరంలో ప్రసంగాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు మే 12

"పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిజానికి ఉత్తమ ప్రత్యామ్నాయంగా నేటి సహకార విధానాన్ని భిన్నంగా ఉత్తమ సహకార ఆర్థిక విధానం ఉన్నది దానికి వాదిప వలశాలి" అని శ్రీ మల్లాది రామమూర్తి ప్రణాళికలు ప్రాంతీయాభివృద్ధి" అనే విషయంపై మూడు రోజులపాటు వర్ధాటు చేయబడిన అధ్యయన శిబిరానికి పారం భోత్సవం లోనూ అన్నారు.

సాంస్కృతిక సేవ్యా మితి అధ్వర్యాన ఏర్పాటైన యీ శిబిరం చీరాలలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటైంది.

సభికులకు శ్రీ ఎన్. ఇన్నయ్య స్వాగతం చెప్పారు

శ్రీ ఎం. వి రామమూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ యిలా అన్నారు. "ప్రణాళికలు ఏదో ఒక రూపేణానిలదొక్కుకున్నయ్ అంటు ప్రణాళికలు వద్దని నేడు ఎవరూ అనటంలేదు. కాని నేడు మార్కు ఊహించిన వ్యవస్థకలగానే మిగిలిపోయింది. ప్రజాస్వామిక వ్యవస్థలో మానవునికి అనందాన్నిచ్చే ఆర్థిక విధానం పాధ్యమే దూరదృష్టితో చూస్తే నియంతృత్వం అనుసరణీయం కాదు. ప్రజా స్వామ్యరీతిలో ప్రణాళికలు జయప్రదంకావటానికి సుస్థిర పరిపాలన, నిర్మాణాత్మకం, అలాగే సాంఘిక న్యాయం కూడా ప్రధానమైనదే. శ్రమశక్తిలో అధికభాగం గ్రామీణులకి చెందినదే. ఆ ప్రణాళికలు గ్రామీణులపై [illegible] పుటయ్. నేడు కాకుల ఆర్థిక వృద్ధి అంటా భవనాల అభివృద్ధే మాలంగా చూస్తే సంతాయతిశాక్ తమరిగా ప్రజలు భావించటంలేదు.

"మన ప్రణాళికలకు పెట్టుబడి. పొంకేతిక నిపుణులు. సమన్వయీకరణ కావాలి [illegible] శిక్షణ తయారు చేసేటప్పుడు కేవలం అవసరాల పట్టీ తయారు చేయడం గాక. ముందు వెనుకల చూచుకొని దేనిని నొక్కి పెట్టాలో గమనించాలి. తక్కువ కాలంలో గరిష్ఠ ఉత్పత్తిని సాధించాలంటే వ్యవసాయానికి ప్రాధాన్యత యివ్వక తప్పదు. పెట్టుబడిని వినియోగించుకోటానికి రూళ్ళ కర్ర విధానాలు పనికిరావు. అయా సమాజం తన పరిస్థితుల కనుగుణంగా నిర్ణయించుకుంటుంది. అలాగే విద్యకు వినియోగించేది కేవలం జీవనోపాధి మాత్రమే కాదు. విద్యకు వినియోగమూ వున్నది.

"నేటి మన ప్రణాళికలు పరిశీలిస్తే శిక్షణలో ఖైదీలకు యిచ్చే రేషన్ గింజలు పొరుగుకి దక్కుటంలేదు. మిలటరీ వారికి 19 ఔన్సులు. జైలర్‌కు 16 ఔన్సులు యిస్తుంటే సామాన్య పౌరుడు అంతకూ నోచుకోలేదు.

"పైగా నేడు మనం విజాతిన చేసి తెచ్చే డబ్బులవలన. ముఖ్యంగా అమెరికా యిచ్చే డబ్బులవలన ప్రత్యాల్పణం ఏర్పడుతుందని శ్రీ మేనాయ్ చెబుతున్నారు. ఇది మన వారికి తట్టక పోవటం విచారకరం.

"తమక నియంతృత్వ పెట్టుబడిదారీ వ్యవస్థలకు భిన్నంగా. చేటి ప్రభుత్వం అనుసరిస్తున్న దొపిడీ సహకార విధానానికి ప్రత్యామ్నాయంగా ఉత్తమ సహకార విధానం వీలువుందేమో పరిశీలించాలి" అన్నారు శ్రీ ఎం. రామమూర్తి అన్నారు.

అధ్యయన శిబిరానికి పౌరధ్యక్షత వహించిన శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి శాస్త్రియంగా విభిన్న దృక్పథాలను ఎలా పరిశీలించాలో చెప్పారు

సభాధ్యక్షులు శ్రీ గోరామాట్లాడుతూ ప్రణాళికలు సరిగా అమలుజరిపించటం, జరపటం చిత్తశుద్ధిగల పౌరుల బాధ్యతఅనీ, పార్టీప్రయోజనాలు ప్రణాళికల్ని తయారుచేసినంతకాలం ఈ దోషగుణం తప్పనప్పారు. ప్రణాళికలు జయప్రదంగావటం ఒక్కనియం తృత్వదేశాలలోనే సాధ్యమన్నారు.

మనదేశంలో ప్రణాళికలు సరిగా అమలుజరగటానికి ప్రజలలో సన్నిహితత్వం అవసరమనీ, గ్రామరాజ్యం అందుకుప్రాతిపదిక అనీ అంటూ నేటి ప్రతినిధులు పరోక్షంగా ప్రజలను గోచుకుటుంబాన్నారజాన్న [illegible] ఘాలకు పాల్పడ్డారనీ [illegible] అన్నారు.

వాణిజ్యపన్నురాబడి 22 కోట్లకు పెరుగుదల

గుంటూరుసభలో రాష్ట్రవాణిజ్య శాఖడిప్యూటీ కమీషనర్ వెల్లడి

గుంటూరు, మే 12

వ్యాపారస్తులు పన్నులను సకాలంలో చెల్లించే పక్షంలో వారికి ఎట్టిఇబ్బందులు ఉండవని అక్రమ మార్గాలను అరికట్టడానికి అధికారులు చట్టరీత్యా చర్యలు కొంటారని శ్రీకరంగా వ్యాపారం చేసుకొనే వారి కార్యకలాపాలలో అధికారులు ఎవరూ జోక్యం కల్పించుకోరని వాణిజ్య పన్నులశాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు ఇటీవల ఇక్కడ జరిగిన సభలో వెల్లడించారు.

స్థానిక రోటరీక్లబ్ అధ్వర్యాన రెడ్ క్రాస్ భవనంలో జరిగిన సమావేశంలో శ్రీ వెంకటేశ్వరరావు రాష్ట్రంలో అమ్మకం పన్నులు శాఖపై ఈ విషయాలను తెలియచేసారు,

దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల అమలుకు వలసిన ద్రవ్యాన్ని సేకరించడానికి ప్రభుత్వం పన్నులను అధికంగా విధిస్తున్నట్టు శ్రీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరించిన సమయంలో అమ్మకంపన్ను అదాయం తొమ్మిదిన్నర కోట్ల రూపాయలనీ, ఇప్పుడు ఈమొత్తం 24 కోట్లకు పెరిగిందనీ ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వంనుండి రాష్ట్రానికి రావలసిన కోటా 27 లక్షలవరకు ఉటుందని అంచనావేసినట్టు శ్రీ రావు తెలిపారు.

సమావేశానికి రోటరీ అధ్యక్షుడు శ్రీ గుడివాడ పుల్లారావు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథి శ్రీ వెంకటేశ్వరరావుకు శ్రీ వి. వి వరసింహారావు స్వాగత చెప్పి ఆయనను సభికులకు పరిచయం చేసారు. శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

నరసరావు పేటలో నీటి ఎద్దడి

హైదరాబాద్, మే 12 యు. ఎన్. ఐ

గుంటూరు జిల్లా నరసరావు పేటలో మండిపోతోన్న తీవ్రంగా ఉన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

బాగార్జునసాగర్ నుండి నీరు తరలిస్తున్నట్టు ఆయన తెలిపారు నీటినరఫరా పరిస్థితిని మెరుగుపరచుకోవడానికై మున్సిపాలిటీకి కూడా ప్రభుత్వం కొంత సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు.

ప్రముఖ శిల్పులకు గౌరవ భృతి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

గుంటూరు, మే 12

విడుమర్రులోని తత్త్వానంద శిల్పాశ్రమంలో తత్త్వానందస్వామివారి జయంత్యుత్సవ సందర్భమున ఆంధ్రప్రదేశ్ శిల్పశిల్పుల మహాసంఘ అధ్యక్షాధ్యక్ష శిల్పాచార్య మండలి సదస్సు రెండు రోజులపాటు జరిగింది. సదస్సుకు పలువురు పండితులు అగమశాస్త్రజ్ఞులు మహాశిల్పులు విచ్చేసారు. శ్రీ దేవి సాంబమూర్తి శాస్త్రులు శ్రీ పామర్తి నాగభూషణశర్మ శ్రీ దురుగడ్డ వీరభద్ర స్థపతి శ్రీ వంగవోలు అదిశేషశాస్త్రి (చార్టర్డ్ ఇంజనీరు) శ్రీ నల్లపాటి సుబ్బారావు శ్రీ వోలేటి చిరంజీవి శర్మ శ్రీ దారల మల్లయ్య స్థపతి, శిల్పి శ్రీ పడిశపు మార్కండేయులు శిల్పి శ్రీ మోదేపల్లి వెంకటేశ్వర్లు మహాశిల్పి శ్రీ సర్వసిద్ధి సూర్యనారాయణ శ్రీ మైలవరి శివగంగాధరాచార్య స్థపతి మున్నగువారు పలు బదిమంది సదస్యులతో పాల్గొన్నారు సదస్సుకు అధ్యక్షతవహించవలసిన ధర్మజాచార్య శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు అనివార్య కారణముచే రానందున వారి అధ్యక్షోపన్యాసము చదువబడినది. వారి స్థానాన శ్రీ దేవి కోటేశ్వరరావు సదస్సుకు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహాశిల్పి మహానంది శ్రీశైలం మున్నగు క్షేత్రములలో శిల్పకళా సంపదను సృష్టించిన శ్రీ గురుగడ్డ వీరభద్ర స్థపతి సభను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ శిలా శిల్పుల సంఘాధ్యక్షులు సదస్సు నిర్వాహకులు అగు శ్రీ చిత్రాపూరు భాగభూషణాచార్యులు సదస్యులకు స్వాగతం చెపుతూ శిల్పశాస్త్రములను ప్రకటించ వలసిన అవసరమును నొక్కి వక్కాణించారు. భారతీయ మహాశిల్ప గ్రంథకర్తలను ఆంధ్రప్రదేశ్ శిల్పకళా పరిషత్ అధ్యక్షులు శ్రీ వృత్తి సుబ్రహ్మణ్య శిల్పి రచించిన ప్రతిమా శిల్పము చిత్రలేఖనము అను వ్యాసము శిల్పకళా సార్వభౌమ మహాశిల్పి శిల్పి శిరోమణి శ్రీ లింగ్గవరపు వీరశేఖరశాస్త్రి శిల్పాగమముపై రచించిన మహోపన్యాసము చదువబడింది. మహాశిల్పి సర్వసిద్ధి సూర్యనారాయణ భారతీయ శిల్పమును గురించియు శ్రీ వంగవోలు అదిశేషశాస్త్రి "ఆంధ్ర శిల్పము" గురించి ప్రసంగించారు. ప్రముఖుల ఉపన్యాసాల అనంతరం పలికులు ఈ క్రింది అంశాలను చర్చించారు. శిల్పాగమముల శోధనపరిధవ. శిల్పశాస్త్ర గ్రంథములను తెలుగు భాషాన్యాసహితంగా ముద్రించి ప్రకటించుట శిల్ప విద్యాశిక్షణ గలుపుట శిల్పుల ఆర్థిక స్థాయిని పెంపొందించుట శిల్పులలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించుట మొదలైన అంశాలను పలికులు పరిశీలించి నిర్ణయాలు గైకొన్నారు. సభలో ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి.

శిల్పాగమములను పరిశోధించి వాటి పాఠాన్ని ఒక ఉద్గ్రంథముగా సంకలనము చేయడానికి సదస్సు సభ్యులు నిశ్చయించారు. ఇందుకు శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు అధ్యక్షతన ఒక ఉపసంఘము ఏర్పాటైనది. ఈ సంఘములో విద్వాన్ దురిశేటి వేంకటరామాచార్యులు శ్రీ వి. ఇ. ఎస్. దేవసణ్ముఖాచార్య స్థపతి, శ్రీ ఎస్. ఎం. గణపతి స్థపతిశిల్ప కళాపార్యభామ మహాశిల్పి శ్రీ లింగ్గవరపు వీరశేఖరశాస్త్రి శిల్పశాస్త్రవిద శ్రీ స్వర్ణ మంత్రహ్మణ్యకవి, శ్రీ వి.ఇ.ఎస్. దేవసణ్ముగాచార్య స్థపతి, శ్రీ దురిశేటి వేంకటరామాచార్యులు

3. శిల్ప విద్యాశిక్షణ గలుపుటకు యిప్పుడు నిర్వహించబడుచున్న శిక్షణ శాలలకు ఆర్థిక సహాయము గావించుచు ప్రతిజిల్లాలోను అనువైన చోట శిల్పకళా శిక్షణ కేంద్రములు ఏర్పాటు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును అర్థించుచూ సదస్సు ఒక తీర్మానం చేసినది.

4. దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున కొనసాగించవలసినదని రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖను కోరుతూ మరో తీర్మానం చేసింది.

5. పదివేల రూపాయల ఆదాయముపైబడిన దేవాలయములలో దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమమును నిర్వహించుటకు ఒక పూర్తి శాలవు స్థపతిని నియమించవలసినదిగా సదస్సు ఆయా దేవాదాయ ధర్మకర్తలకు దేవాదాయ ధర్మాదాయశాఖవారికి విజ్ఞప్తి చేసింది.

6. అష్టాన కవిపలె ఒక అస్థానశిల్పిని గూడా ప్రభుత్వము నియమించి శిల్పులను గౌరవించవలసినదిగను, స్థపతులు జాతీయాను ప్రకటించుటకును, ప్రఖ్యాత శిల్పులకు అవార్డులనిచ్చి ప్రోత్సహించవలసినదిగాను, శాము నిర్మించిన శిల్పములపద్ధ శిల్పుల పేర్లు సమోదుచేయుటకు. అనుమతించుటకు. వృద్ధులైన ప్రముఖ శిల్పులకు గౌరవ వేతనములు యిచ్చి ప్రోత్సహించవలసినదిగాను శిల్పాగమ సదస్సు సభ్యులు కోరుతూ తీర్మానించుటమైనది. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

సదస్సు సందర్భముగా ఏర్పాటైన శిల్ప చిత్రకళా ప్రదర్శనములో చిత్రకారులు శ్రీ మారేమండ త్రినాథరావు, శ్రీ పుష్పాల రాజనీహారి సరిభాగవర్ధనరావు చిత్రకారుల తత్త్వానంద శిల్పాశ్రమం పరదా వెంకటరత్నం శిల్పకళా శిక్షణ కేంద్రము వారిచే తయారుచేయబడిన శిలాశిల్పములు ప్రదర్శింపబడినవి ఈ ప్రదర్శనమునకు శ్రీ నల్లపాటి సుబ్బారావు ప్రారంభోత్సవము చేసారు.

ప్రజావాణి

సంఘ వ్యతిరేకులకు పోలీసుల అండ

అయ్యా!

సికింద్రాబాద్-హైదరాబాద్ జంటనగరాల పోలీసు కమీషనరు విజ్ఞప్తిని పురస్కరించుకుని మా విద్యార్థులు మా పూరు మాపేందుకు ముందుకు వచ్చినవారికి చినరకు నిరాశే ఎదురౌతున్నది

బాగాటికివిస్తృతమవుతున్న గుడుంబా వ్యాపారాన్ని ఎవరూ అరికట్టలేకపోతున్నారు దీన్ని అరికట్టడానికి పోలీసు కమీషనరు సంఘ సేవకులను హాయపడవలసినదని కోరారు. కమీషనరు విజ్ఞప్తిని పురస్కరించుకుని ఎందరో ముందుకు వచ్చారు అక్రమ గుడుంబా వ్యాపారం సాగే స్థలాలను బూదగృహాలను పోలీసు అధికారులకు స్వయంగా చూపించడంకూడా జరిగింది కాని పోలీసు అధికారులు వారిపై ఎట్టి విధమైన చర్యలు గైకొనకపోవడంలో వీరికు శుభకోణం ఉందని అనుమానం కలుగుతున్నది పైగా పోలీసులు అక్రమ గుడుంబా వ్యాపారాన్ని బూదగృహాలను నిర్మూలించడంలో ప్రజలే ముందుకు రావడంలేదంటూ చివరకు ప్రజలను నిందిస్తున్నారు

గుడుంబా వ్యాపారస్తులు రొమ్ము విరుచుకొని పోలీసు స్టేషనులకు ఎదురుగానే దుకాణాలను నెలకొల్పుతున్నారు.

పోలీసు అధికారులు ఈ గుడుంబా దుకాణాలవద్ద అల్లరి జరగకుండా చూడటానికనిపోలీసుటాడటం చూస్తుంటే శాంతి భద్రతలను కాపాడి ప్రజాక్షేమంకోసం పాటుపడవలసిన పోలీసులాళ చివరకు సంఘ విద్రోహులకు ఆశ్రయం కల్పిస్తున్నదా అనిపిస్తున్నది

మధ్యమధ్య పోలీసుల పనుపున గుడుంబా వ్యాపారులు తమకు తాము స్వయంగా పోలీసు స్టేషన్లకు వెళ్ళి పట్టుబడుతుంటారు. పోలీసు అధికారులకు వీరికీ ఉన్నఒప్పందమేమో కాని దాని ప్రకారం ఏదో నామకః ఒకటి రెండు పీపాలు తాము జరిపిన దాడిలో పట్టుబడినట్టు కేసులు నమోదు చేసి తమ బాధ్యత తీరిందంటూ హాయిగాఉంటారు ఆ గుడుంబా వ్యాపారుడు కొట్టవారు విధించే స్వల్ప మొత్తాన్ని చెల్లించడం రివాజుఐపోయింది. ఈ వ్యాపారాన్ని రూపుమాపాలనుకునే ప్రజలు పోలీసు అధికారుల దగ్గరకు పోయి విన్నవిస్తే వారు ప్రజల అమాయకత్వానికి నవ్వుకొని ఊరుకుంటారు. ఈ విషయంలో గట్టి పట్టుదలతో ఎవరైనా పూనుకుంటే సంఘ వ్యతిరేక శక్తులే వీరిని అణచివేయుటకు ప్రయత్నిస్తూంటారు. ఆ పలె తిండి లేక మలమలమాడుతుంటే వేరొక ప్రక్క ఈ గుడుంబా ప్రజలను మరింత దరిద్రులుగామార్చి దిష్టి బొమ్మల్లాగా తయారు చేసి ప్రజల ఆర్థిక మానసిక పతనానికి గురిచేస్తున్నది

ఈ పరిస్థితిని కొనసాగనీయకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాను.

సికింద్రాబాద్ ఎ. వి రావు

ప్రధాన కార్యదర్శి
సీతాఫలమండి యూత్ లీగ్

* * * *

నగరంలో వేదబ్రాహ్మణ విద్యార్థులకు హాస్టల్

అయ్యా

హైదరాబాద్‌లో చదువుతున్న వివిధ త

వాణిజ్యభూమి

మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని రద్దు చేయరాదని జవుళి పరిశ్రమ అభ్యర్థన

బొంబాయి, మే 12 (పి టి ఐ) జవుళి పరిశ్రమ దేశవ్యాప్తంగా జవుళి పరిశ్రమలో మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని రాబోయే కాలం వరకు కొనసాగించాలని ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ జి. కె. దేవ్ కోరారు.

మేనేజింగ్ ఏజన్సీ విధానంపై దర్యాప్తు జరిపిన సంతకం తమ నివేదికలో జవుళి పరిశ్రమలోను, మరికొన్ని ఇతర పరిశ్రమలలోను మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని తొలగించాలన్న అభిప్రాయం వ్యక్తపరచింది. ఆ నివేదికపై శ్రీ దేవ్ రాజ్యసభ ఇక్కడ ప్రకటన ద్వారా పైవిధంగా కోరారు. జవుళి మిల్లుల అభివృద్ధికరణకు సంబంధించిన అత్యవసర విషయాలను చూచుకొనవలసిన స్థితిలో మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని కొనసాగించాలని ఆయన కోరారు. మేనేజింగ్ ఏజన్సీ అమలుపరచడం సామర్థ్యాలు పరిశ్రమ అభివృద్ధికి విశేషంగా తోడ్పడగలవని ఆయన చెప్పారు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం పరిమితంగా సాగింది. విశేష సహాయం సమస్యపై పార్లమెంటులో ప్లానింగ్ మంత్రి ప్రకటన కోసం స్టాక్ ఎక్స్ఛేంజి వర్గాలవారు పరికిస్తున్నారు.

చేటి వ్యాపారంలో కేవలం రేయాన్స్ బాటాలధర నిలకడగా ఉన్నది. కాంతరీమిల్స్ బాటాల అమ్మకంవల్ల ఇతర బాటాల అమ్మకం, కొనుగోలు లావాదేవీలలో నిలకడ ధోరణి ఏర్పడింది.

వ్యాపారం ముగింపువేళకు ధరలలో హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయి. కాని ఎక్కువ భాగం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి.

యూనిట్ రేటు

నేటి, మే 13వ తేదీన అమలులో ఉండే యూనిట్ ట్రస్ట్ యూనిట్ ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

అమ్మకం ధర: రు. 10-60.
తిరిగి కొనుగోలు ధర: 10-10.

ప్రతి మార్కెట్

బొంబాయి ప్రత్తి మార్కెట్‌లో నేడు ధరలు నిలకడగానేవున్నవి. ఎనిమిది బేళ్ల అమ్మకాలు చెప్పుకోదగ్గవి జరిగాయి. ధర కొద్దిగా పెరుగుదల చూపింది. నేడు మొత్తం కాలుగు వేల బేళ్ల వ్యాపారం సాగింది. వ్యాపారం ముగింపు వేళకు ధోరణి మొత్తంమీద స్థిరపడింది.

నూనెగింజల మార్కెట్

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో నేడు ధోరణి నిలకడగా ఉన్నది. వేరుశెనగ నూనె ధర కొద్దిగా తగ్గుముఖం పట్టింది. అలాగే వేరుశెనగధర మాత్రం పురోగమించింది.

నేడు ముగింపుధరలు

అముదాలు బూస్ 116-87 వేరుశెనగ పెద్దది 107 వేరుశెనగనూనె 46-60

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, మే 12

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు నిర్వూర్ పేపర్ బాటాలలో స్వల్పంగా వ్యాపారం సాగింది. తత్ఫలితంగా ధర పది పైసలు పెరిగింది.

ఇతరత్రా నేడు వ్యాపారం మందకొడిగా ఉన్నది.

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్ నూనె గింజల మార్కెట్ నేటి ముగింపు ధరలు.

అముదాలు: 146; అముదం: 88-50; వేరుశెనగ, 176, వేరుశెనగ నూనె, 46, గానుగ పిండి, 40-00.

కలకత్తాస్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, మే 12

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం మందకొడిగా సాగింది కొనుగోలు కారులు ఉత్సాహం ప్రదర్శించలేదు. తత్ఫలితంగా కొన్ని బాటాల ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి.

వ్యాపారం ముగింపు వేళకు ధోరణి నిలకడగా ఉన్నది.

నగరమార్కెట్

కె. జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ
ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం
గురువారం, 12-5-1966

సమస్త	120	24-00	-00
కందులు	84-00	90-00
ఎర్రకందులు చిన్న	75-00	81-00
పెసలు	93-00	97-00
మినుములు	83-00	86-00
శనగలు	116-00	116-00
ఉలవలు	66-00	67-00
తెల్లజొన్నలు	66-00	67-00
కెంపు	42-00	50-00
మిర్చి	800-00	840-00
చింతపండు	120-00	180-00
ఉల్లిగడ్డ	18-00	21-00
గోధుమలు	120-00	134-00
ఎర్రగోధుమలు	110-00	120-00
మక్క గోధుమలు	118-00	122-00
శుద్ధనూనెలు	105-00	110-00
నువ్వులు	190-00	205-00
లవంగాలతీరుచి	160-00	168-00
పిండి బస్తా	200-00	208-00
అముదాలు	119-00	121-00
ప్రత్తిగింజలు	72-00	75-00
పెద్దకందిపప్పు	112-00	100-00
చిన్నకందిపప్పు	116-00	104-00
మినపప్పు	106-00	108-00
పెసరపప్పు	124-00	128-00
తిరిచెనగపప్పు	170-00	105-00
దనియాలు	245-00	255-00
ఇలాకాయలు	120-00	28-00
మార్కెట్ (108లోలు)	38-5	1789-00

బొంబాయి మార్కెట్

గురువారం. 12-5-1966

పండు రెడి	852-00
అవంగాలు	436-00
పుదీన	91-00
పొడరపలం	7400-00
కర్పూరం	26-50
మిరియాలు	204-00
కొబ్బరి మార్కెట్	48-00

మూసెగింజలు రెడి

వేరుశెనగ పెద్దవి	106-00
నిజాం	108-00
కోరమాండల్ రెడి	113-00
అలిగఢ్ చిన్నవి	81-00
అలిగఢ్ పెద్దవి రెడి	86-00
అలిగఢ్ నూనె రెడి	89-00
అముదాలు (మద్రాసు)	61-00
అముదాలు పెద్దవి	60-00
వేరుశెనగ నూనె	46-60
అముదం (మొదటి)	81-75
అముదం (రెండవ)	29-50

40 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయడానికి ఎస్. ఎస్, పి. నిర్ణయం

హైదరాబాద్ మే 12 (పి ఎస్. ఎస్.)

సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర శాఖ ప్రకటించినట్టే నేడిక్కడ సమావేశమై 1967 అసెంబ్లీ ఎన్నికలలో 40 అసెంబ్లీ స్థానాలకు 7 పార్లమెంటు స్థానాలకు పోటీ చేయ నిశ్చయించింది. పోటీచేసే అభ్యర్థులలో శ్రీయుతులు టి. కె. ఆర్. శర్మ, ఇంద్రి విశాల్ పిట్టీ, ముకుందరెడ్డి, ఎం. పాండుమూర్తి ముఖ్యులు.

అధికార పార్టీ అభ్యర్థుల ప్రతిపాదనల అభ్యర్థుల మధ్య ప్రత్యక్ష పోటీలు అరగవలసిందే తప్ప ప్రతిపక్షాల మధ్యపోటు నిలిపోరాదని అందుకు నిజంగా పర్దు కాట్లు చేయకోవడానికి ఎస్. ఎస్. పి. అన్ని ప్రతిపక్షాలలోను సంప్రతింపులు జరుపగలదని పార్టీ ప్రకటించి తెలియజేశారు. ఎన్నికల నిధి సేకరించే సమస్యను గురించి చిరూడా ఆలోచించారు అన్ని నియోజకవర్గాలలోను ఎన్నికల ప్రచార యత్నాలాంగాన్ని ఏర్పాటు చేయాలనికూడా ఒక నిర్ణయం గైకొన్నారు.

పంటల సెస్సు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ మే 12 (పి టి ఐ)

వ్యవసాయోత్పత్తుల సెస్సు బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించివేసింది.

ప్రభుత్వం కేవలం ఉత్పత్తులను జాతీయీకరణ ద్వారా కొత్త పంటలపై సెస్సు విధించుకు. దా ఈబిలులో తగుమార్పులు చేసారు.

ప్రస్తుతం వర్తిస్తున్న లక్ష. కొబ్బరి మార్కెటింగులకు మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుంది.

మంత్రి సంజీవయ్య రాష్ట్ర పర్యటన

హైదరాబాద్, మే 12

కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య మే 14వ మధ్యాహ్నం 12-30 గంటలకు విమానంలో హైదరాబాదుకు చేరుకుంటారు అదేరోజు 8గంటలకు కారులో యాదగిరికి బయలుదేరుతారు. మే 15వ సాయంకాలం 3-30 గంటలకు గుండ్లపోచమ్మ దగ్గర హైదరాబాదుకు చేరుకుని అదేరోజు విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు తిరిగి వీరు ఢిల్లీ నుంచి 18వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు హైదరాబాదుకువచ్చి 1 30 గంటలకు కోఠాడకు బయలుదేరి వెళ్తారు. 19 ఉదయం 11-00గంటలకు రాజధానికి చేరుకుని అదేరోజు సాయంకాలం 4-15 గంటలకు విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు హైదరాబాదులో వీరు లేక్ వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

పభుత్వ సహకార దుకాణాలు మూసివేయక తప్పని పరిస్థితి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 12

నగరంలోని ప్రభుత్వోద్యోగుల సహకార దుకాణాలు 34లో ఇరవై కాస్తా మూసివేయడం అనివార్యమైపోయింది. సహకార మంత్రి ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఈ దుకాణాల నిర్వహణ అసాధ్యమైపోయింది.

నిర్వహణలో అసమర్థత, విపరీతమైన పై ఖర్చులవల్ల అత్యధికమైన నష్టాలు వచ్చాయి.

మిగిలివున్న 10 దుకాణాలలో 2 లక్షల నిల్వాలు విక్రయించడం కష్టతరమైపోయింది. వచ్చిన అత్యధిక చెందరు 60 వేలకు మించలేదు.

1962 సంవత్సరంలో సహకార బ్యాంకునుండి 20 లక్షలు అప్పుతెచ్చి ఈ దుకాణాలను నిర్వాటు చేసారు

ఈ దుకాణాలకు కేటాయించిన కార్డులను ఇతర దుకాణాలకు మార్చడం కేవలింగ్ అధికారులకు పెద్ద ఇబ్బందిగా తయారైనది

పార్టీ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షులు

జోక్యం చేసుకోవడానికి కామరాజ్ విముఖత

న్యూఢిల్లీ, మే 12 (యుఎన్ఐ)

పార్టీ ఎన్నికలలో జోక్యం కలుగజేసుకోవడం తనకు ఇష్టంలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గతమూడు రోజులుగా తనను కలుసుకున్న అభ్యర్థులకు, పార్లమెంటు సభ్యులకు చెప్పినట్టు తెలుస్తున్నది. నిజాయితీగల ఎన్నికలు జరగాలన్నదే తన అభీష్టమైనప్పటికీ ఇందు కోసం అభ్యర్థులను, కాను అరికంటలేదని అయన అంటున్నట్టు తెలుస్తున్నది సభ్యులే తమ తమ కాము బలమత్యం అవసరాన్ని గుర్తించాలని అయన అభిప్రాయపడ్డారు.

ఒరిస్సాలో ఎన్నికలు వాయిదా వేయడానికి బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ)

ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పదవీకాలాన్ని వచ్చే ఆగస్టు నుండి మరో సంవత్సరంపాటు పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును న్యాయశాఖ మంత్రి శ్రీ పాటస్కర్ నేడు లోక్‌సభలో ప్రతిపాదించారు. ప్రస్తుత అసెంబ్లీ మరో సంవత్సరంపాటు కొనసాగాలనడానికి అయన ఎటువంటి కారణాలను పేర్కొనలేదు.

ఈ బిల్లు పై నేడు ప్రసంగించిన స్వతంత్ర పార్టీ శాయకుడు శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ ఎన్. ఎన్. ద్వివేదీ, శ్రీ ఎస్ ఎమ్. కెవర్జీ ఎన్నికల కాయిదాకు వ్యతిరేకత వ్యక్తపరిచారు.

ఒప్పాలో వెంటనే రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని శ్రీ రంగా కోరారు.

నందా ఇంటిముందు కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ప్రదర్శన

న్యూఢిల్లీ, మే 12 (పి.టి.ఐ)

మూడు వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నేడు హోమ్ మంత్రి నందా ఇంటివద్ద ప్రదర్శనలు చేసారు. సిబ్బంది తగ్గింపును వ్యతిరేకించారు ఈ ప్రదర్శనలు జరిగాయి.

అబ్దుల్లా విడుదలకు సాదిక్ వ్యతిరేకత

శ్రీనగర్, మే 12 పి.టి.ఐ

షేక్ అబ్దుల్లాను నిర్బంధంనుండి విడుదల చేయడానికి కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు వ్యతిరేకత ప్రకటించారు.

అబ్దుల్లా విడుదల ఏ విధంగానూ ఉపయోగకరంకాదని శ్రీ సాదిక్ నేడు తమకు కలుసుకున్న మూడు ఉత్తరాది రాష్ట్రాల జర్నలిస్టులతో అన్నారు.

బంగారంకంట్రోలుపై పార్లమెంటు ఆదేశాన్ని శిరసావహించగలనని ఆర్థికమంత్రి చౌదరి ప్రకటన

న్యూఢిల్లి, మే 12 (పిటిఐ)

ప్రజాస్వామ్య భారతదేశంలో బంగారం కంట్రోలు ఉత్తర్వు విషయంలో పార్లమెంటు ఎలా ఆదేశిస్తే అలా నడచుకొనవలసిందేనని ఆర్థిక మంత్రి శ్రీ శరీంద్రచౌదరి నేడు రాజ్యసభలో ప్రకటించారు

బంగారం కంట్రోలు ఉత్తర్వుమంచిదికాదని పార్లమెంటు ఉభయ సభలలో మా సభ్యులు భావిస్తున్నారనీ. ఇతర మంత్రులతో దీనిని గురించి చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకొనగలనని ఆర్థికమంత్రి ప్రకటించారు.

బంగారం కంట్రోలుకు సంబంధించిన విధానాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించగలదని లోగడ లోక్‌సభలో చేసిన ప్రకటన అర్థికమంత్రి పునరుద్ఘాటించారు.

బంగారం కంట్రోలు విధానాన్ని గురించి సభాధ్యక్షుని అనుమతితో తన అభిప్రాయాన్ని శ్రీ చౌదరి ఇలా వివరించారు:

"బంగారం కంట్రోలు తీసివేయడం మంచిదేనని వ్యక్తిగతంగా నాకు మనస్కరం కలిగింది"

ఆర్థిక బిల్లుపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంలో శ్రీ చౌదరి పై విధంగా అన్నారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వును ఉపసంహరించి కొన్ని సడలింపులు కలుగగలవని ఆర్థికమంత్రి వివరించారు.

ఆర్థికబిల్లును నేడు రాజ్యసభ ఆమోదించగా శ్రీ శరీంద్రచౌదరి గంటసేపు మాట్లాడారు. ఆర్థికబిల్లును రాజ్యసభ ఆమోదించటంతో 1966-67సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ ఆమోదముద్ర లభించినట్లయినది

పరోక్ష పన్నులమీగాని, పెట్టుబడిపై స్వల్పలాభంగాని తగ్గించడానికి శ్రీ శరీంద్రచౌదరి నిరాకరించారు.

విదేశాలనుండి సహాయం కోరకపోవడాన్ని విధానాన్ని ఆర్థిక మంత్రి సమర్థించారు అతి క్రమంగా ఈ సహాయానికి స్వస్తి చెప్పాలని అయన అభిప్రాయం వ్యక్తపరిచారు.

ఎరువుల పరిశ్రమలో విదేశీ సహకారాన్ని స్వీకరించడం, ఇండో-అమెరికన్ ఫౌండేషన్ మొదలైన విషయాలలో ప్రభుత్వ విధానాన్ని అయన సమర్థిస్తూ ప్రసంగించారు.

రాష్ట్ర ప్రణాళికలపై పునఃపరిశీలన

న్యూఢిల్లి మే 12 (పి టి ఐ)

రాష్ట్రాల ప్రణాళికలను గురించి ఈ సంవత్సరంలోనే పునఃపరిశీలన చేయగలమని రాష్ట్రాలకు హామీ ఇచ్చినట్టు పానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులాలను కూడా ప్రణాళికలో చేర్చవలసిన పునఃపరిశీలన అవసరంకూడాగలదని శ్రీ మెహతా వివరించారు.

1966-67 సంవత్సరపు ప్రణాళికను గురించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ మెహతా పై విధంగా అన్నారు

కాశ్మీర్‌లో మంత్రిత్వ శాఖల పునర్విభజన

శ్రీనగర్ మే 12 పి.టి.ఐ)

మంత్రిత్వ శాఖలను పునర్విభజన చేసినట్టు కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు ప్రకటించారు ప్రకటించిన సమాచారం ప్రకారం ఇంతవరకు శ్రీ డి పి ధార్ నిర్వహిస్తున్న హోమ్ మంత్రిత్వ శాఖ శ్రీ సాదిక్ అధీనమైనది శ్రీ ధార్ కు విద్య, ఆరోగ్య శాఖలను అప్పగించారు

రాష్ట్రంలో కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్ పర్యటన కార్యక్రమం

హైదరాబాదు మే 12

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహమ్మద్ మే 14వ తేదీ మధ్యాహ్నం 12-20 గంటలకు విమానంలో ఢిల్లీనుండి హైదరాబాదుకు విచ్చేస్తారు. అదేరోజు సాయంకాలం 6-45 గంటలకు కారులో జాగార్లమూడికి బయలుదేరుతారు 15వ తేదీమధ్యాహ్నం 1-00 గంటకు తిరిగి వీరు హైదరాబాదుకు చేరుకుని 16వ ఉదయం 8-30 గంటలకు పోచంపాడు అవుట్లకు బయలుదేరుతారు అదేరోజు సాయంకాలం 7-30 గంటలకు తిరిగి రాజధానికి చేరుకుంటారు, 17వ తేదీ సాయంకాలం 4-15 గంటలకు విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. హైదరాబాదులో వుండే సమయంలో వీరు లేక్ వ్యూ అతిథి గృహంలోనే బసచేస్తారు

మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మే 15వ తేదీన తిరుమలకు బయలుదేరి వెళ్తారు. మళ్ళానాడు ఉదయం కెవాలిలో మునిసిపల్ మార్కెటుకు ప్రారంభోత్సవం చేసి, సాయంకాలం గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వజ్రోత్సవాలలో పాల్గొంటారు 17వ తేదీన తిరిగి విరురాజధానికి చేరుకుంటారు.

* * * *

రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మే 16వ తేదీన తిరుమలకు కొండలకు వెళ్తారు. వీరు మే 18వ రాజధానికి వస్తారు.

* * * *

పాంథిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి మే 13వ విజయవాడకు బయలుదేరి వెళ్తారు. మళ్ళానాడు ఉదయేశ్వరం, అన్నవరం విశాఖపట్నం సందర్శిస్తారు. 15వ అరకు వెళ్తారు. 17వ రాజమండ్రి సందర్శిస్తారు. 18వ తిరిగి రాజధాని చేరుకుంటారు.

* * * *

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ ఎం. కె. వెంకటరెడ్డి మే 17వ తేదీన బొంబాయికి బయలుదేరి వెళ్తారు. అక్కడ 19 20 తేదీలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైర్మన్ కొంత మంది పారిశ్రామిక వేత్తలను కలుసుకుని వారితో సంప్రదింపులు జరుపుతారు. 24వ ఎల్. ఐ. సి. సైర్మన్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. 26వ తిరిగి రాజధానికి చేరుకుంటారు.

* * * *

పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరయ్య మే 18వ గుంటూరుకు బయలుదేరి వెళ్తారు. మళ్ళానాడు ఉదయం కొండపల్లి రక్షిత మంచినీటి సరఫరా పథకం కాలువకు నీళ్ళివదిలి జాతీయం చేయడానికి శంకుస్థాపనజరిపి, బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. 18వ తిరుమలకు వెళ్తారు. 20వ చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. 21వ విమానంలో మద్రాసు నుండి రాజధానికి చేరుకుంటారు.

సైనిక సహాయంతో భారత-పాక్ సంఘర్షణ సంబంధం లేదట

అమెరికా రక్షణ మంత్రి మక్‌నమారా వాదన

వాషింగ్టన్, మే 12 (పి టి ఐ)

భారత-పాకిస్తాన్ సంఘర్షణకు అమెరికా ఆయుధ సహాయం చేయరాదని సంబంధం లేదనీ. అయితే సంఘర్షణ విరమణకు సహాయం చేసినప్పటికీ బాగా పని చేసినదని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మక్‌నమారా నిన్న ఇక్కడ చెప్పారు

సెనెట్‌కు చెందిన విదేశీ సంబంధాల కమిటీలో సాక్ష్యమిస్తూ అయన పై విధంగా అన్నారు

భారత-పాకిస్తాన్ సంఘర్షణకు ఇరు దేశాలూ మత వైరుధ్యాలే కారణమనే రావల్పిండి ప్రభుత్వ వాదనను అయన కూడా వల్లించారు

కమ్యూనిస్టు సమాదంనుండి రక్షణకు అమెరికా సహాయంతో ఏర్పాటైన మిత్రరాజ్యాల సైన్యంలో పాకిస్తాన్ స్వేచ్ఛగానమనే విషయాన్ని మక్‌నమారా వివరించారు

సైనికసహాయం కార్యక్రమంవల్ల తక్కువ వ్యయంతో 85లక్షల సైన్యాన్ని అమెరికా సమకూర్చుకోగలిగినదని కూడా అంతకుముందు అడిగిన ప్రశ్నలకు అయన సమాధానమిచ్చారు

దానిలో పాకిస్తాన్ సైన్యంకూడా చేరి అని ప్రశ్నించగా "అవు" అని సమాధానమిచ్చారు భారత సైన్యం కూడా కూడా దానిలోకి రాదని అయన చెప్పారు

ఇండియాకు అమెరికా అందజేసే సహాయం స్వల్పమైనదని అయన చెప్పారు అయితే 180 కోట్ల డాలర్ల మేరకు పాకిస్తాన్‌కు సహాయం అందజేస్తున్న విషయాన్ని దానిలో పాకిస్తాన్ తనకు మించిన సైన్యాన్ని సమకూర్చుకుంటున్నదనే విషయాన్ని మక్‌నమారా చెప్పుకోవడాన్ని పరిశీలకులు గమనించారు.

డెన్మార్క్ నుండి రుణ సహాయం

కోపెన్‌హాగన్ మే 12 (రాయిటర్)

ఇండియాకు డెన్మార్క్‌నుండి 800 లక్షల క్రోనర్ల (16 లక్షల స్టెర్లింగ్) రుణం లభించే ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వ కృషి

న్యూఢిల్లి మే 12

తెలుగు భాషలోనూ ఆధునిక భారతీయ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలకూ, స్వచ్ఛంద సంస్థలకూ కేంద్ర ప్రభుత్వం గ్రాంటులు మంజూరుచేస్తున్నదని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ లోక్‌సభలో తెలియజేశారు.

1965-66వ సంవత్సరానికి వివిధ సంస్థలకు తెలుగు భాషాభివృద్ధికి యిచ్చిన గ్రాంటు మొత్తాలు. 1964-65 సంవత్సరపు ప్రచురణ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి రు. 37 000. తెలుగు రచయితల మహాసభ నిమిత్తం పరిషత్తు హైదరాబాదులోని సర్వజనాహితి సమితికి రు. 8 000 తెలుగులో విజ్ఞాన సర్వస్వాన్ని తయారు చేయటానికి హైదరాబాదులోని సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశ సమితికి రు. 6 000 ప్రాచీన కావ్యాల చదువుకోవడానికి ఆంధ్ర పరిషత్ సాహిత్య అకాడమీకి రు. 10 000 మంజూరు చేయడం జరిగినది ఇదిగాక తెలుగులో విజ్ఞాన సర్వస్వాన్ని ప్రచురించడానికి మద్రాసులోని తెలుగు భాషా సమితికి రు 77,000 మద్రాసులోని దక్షిణభారత గ్రంథ ప్రచురణ సంస్థకు తెలుగు దక్షిణాది భాషల అభివృద్ధికోసం 1 60 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

ఇతర ప్రతిపక్షాలతో ఎన్నికల ఒప్పందాలకు అతివాదుల సంసిద్ధత

విజయవాడ, మే 13 (పిటిఐ)

కాంగ్రెస్ సుస్థిరతకాన్ని అంత మొందించి ప్రజాస్వామ్యాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

ఈ లక్ష్యసాధనకోసం అత్యుదయశీల పార్టీలతో లక్ష్య సంఘటన నిర్మాణానికి కృషి చేయడానికి అన్ని పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవడానికి రాష్ట్ర పార్టీ కార్యవర్గం నిర్ణయం గైకొన్నది. మార్చి 7 నుండి 10 వరకు ఇక్కడ జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశం ముఖ్యమైన రాజకీయ సంస్థాగత సమస్యలపై తీర్మానాలు జరిపింది.

జహీరాబాద్ చక్కెర ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 12

విశాఖపట్టణం జిల్లాలోని భీమునిపట్నం మెదక్ జిల్లాలోని జహీరాబాద్ లో స్థాపించబడుతున్న రెండు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు వాటా ధనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కదానికి 10 లక్షల చొప్పున మంజూరు చేసింది.

భీమునిపట్నం సహకార ఫ్యాక్టరికి 10.71 లక్షలు వాటాధనం కింద ఇదివరకే సమకూర్చినట్టు సహకార చక్కెర ఫ్యాక్టరీల ప్రత్యేకాధికారి శ్రీ గిరిధర రాజీ నిన్నేనా నేడొక ఇంటర్వ్యూలో చెప్పారు జహీరాబాద్ చక్కెర ఫ్యాక్టరికి 6 83 లక్షలు సమకూర్చినట్టు అయన తెలిపారు

ఫ్యాక్టరీ స్థలం ఎంపిక చేయడానికి గాను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రెండు చోట్ల ఫ్యాక్టరీల నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేసిందనీ భూమినిస్వాధీనపరచుకోవడానికి చర్యలు చైకొంటున్నారని అయన తెలిపారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీకి వాటా ధనానికి వడ్డీ సమానంగా ఇచ్చే కేంద్ర ప్రభుత్వనిధులను 25 లక్షలనుండి 80లక్షలకు పెంచడం జరిగింది. ఫ్యాక్టరీ రోజుకు 1250 టన్నుల చెరుకు నుండి రసం తీయగలశక్తి కలిగి ఉండాలని కూడా నిర్ణయించారు.

ప్రతి ఫ్యాక్టరికీ సుమారు 2 కోట్ల రూపాయలు వ్యయంకాగలదనిఅంచనా వేసినట్టు శ్రీ నజ్జేనా చెప్పారు.

రక్షణ నిబంధనల సవరణకు త్వరలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 12 (పిటిఐ)

కొన్ని పరిమాదు ప్రాంతాలకు మాత్రమే అత్యవసర పరిస్థితిని పరిమితం చేస్తూ రక్షణ చట్టాన్ని సవరించాలని కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయం గైకొన్నది.

సవరణబిలుకు వ్యాయశాల నుండి మెరుగులు దిద్దుకుంది సమయాభావం చేత బిల్లును ఈ సమావేశంలో ప్రతిపాదించకపోవచ్చు.

ఆహార మండలాలపై భిన్నాభిప్రాయాలు

ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ మే 12 (పి టి ఐ)

ఆహార మండలాలను రద్దు చేయడం గురించి రాష్ట్రాల ప్రజలలో భిన్నాభిప్రాయాలు కలవని ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి నేడు ఇక్కడ తెలియజేశారు

ఆహార ధాన్యాల ధరలు స్థిరంగా ఉండేటందుకుగాను మండలాల పద్ధతి కొనసాగాలని కొందరు కోరుతున్నారని వంటకు ఎక్కువ ధరను రాబట్టాలనుకునేవారు మండలాలను వ్యతిరేకిస్తున్నారని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు

చిత్తూరును సందర్శించి శ్రీ సుబ్బారెడ్డి ఇక్కడ నుండి హైదరాబాద్‌కు నేడు తిరిగి వెళ్ళారు.

ప్రధానితో గోవా అసెంబ్లీ స్పీకర్ చర్చలు

న్యూఢిల్లి, మే 12 పి టి ఐ

గోవా అసెంబ్లీ స్పీకర్ శ్రీ శిరోడ్కర్ నేడిక్కడ ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకుని అరిసిన సందర్భంలో గోవా భవితవ్యం సమస్యపై చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

జయతి కంపెనీపై ఆరోపణల విచారణ

న్యూఢిల్లి, మే 12 (యు ఎన్ ఐ)

జయతి పిప్పింగ్ కంపెనీపై విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా అధ్యయనంతో పరిశీలిస్తున్నట్టు కౌంటా జాడిత్య వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ పూర్వాచా నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కంపెనీకి ఇచ్చిన ప్రభుత్వ రుణం విషయంలో భయంలేదని మంత్రి సభ్యులకు హామీ ఇచ్చారు.

రైతు ప్రాముఖ్యంపై ప్రధాని వివరణ

న్యూఢిల్లి మే 12 (పి టి ఐ.)

మన దేశంలో ఈనాడు రైతు లాలాకీలక స్థానంలో ఉన్నాడని. దేశాభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధి అతనిపైనే ఆధారపడి ఉందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ పటంటి శతాబ్దాలపై జరిగిన చర్చా గోష్ఠిని ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి అహారమంత్రి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

వాషింగ్టన్ అనుమతితో వేచిఉన్నట్టు వచ్చిన వార్తపై మెహతాఖండన

న్యూఢిల్లి, మే 12 (పిటిఐ)

అమెరికా ప్రభుత్వంతోను, ప్రపంచ బ్యాంకు అధికారులతోను జరిగిన సంప్రదింపులపై రేపు పార్లమెంటులో చేయనున్న ప్రకటన విషయంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు వుడ్సు అంగీకారం కొరకు గాని వాషింగ్టన్ నుండి అనుమతి ప్రకటన కొరకుగాని వారువేచి ఉన్నట్టు పత్ర

వేతనాల కమిషన్ నివేదిక సమర్పణకు గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 13 (యు ఎన్ ఐ)

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనాల కమిషన్ తన నివేదికను వచ్చే జూలాయి నెలకు సమర్పించవలసి ఉండగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దీన్ని ఆక్టోబర్ నెలకు పొడిగించారు.

కమిషన్ తన పరిశీలనలను పూర్తిచేసి గడువును మరో ఆరునెలలో తొమ్మిదినెలలో పొడిగించవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు.

'అస్సామ్ ట్రిబ్యూన్' ఎడిటర్‌కు మరో పెదరింపు లేఖ

దుండగులకై పోలీసుల గాలింపు

గౌహతి మే 12 (పి టి ఐ)

గౌహతినుండి వెలువడే ఆంగ్లపత్రిక 'అస్సామ్ ట్రిబ్యూన్' ఎడిటర్ పి హత్యచేస్తామని బెదిరిస్తూ లేఖ వ్రాసిన దుండగులకోసం పోలీసులు అన్వేషిస్తున్నారు

కాగా, మిజోనిస్టోపోలకు వ్యతిరేకంగా వార్తలు వ్యాపాలు ప్రచురిస్తున్నందుకు ఆయనను హత్యచేస్తామని బెదిరిస్తూ లేఖ వ్రాసిన దుండగులకోసం పోలీసులు అన్వేషిస్తున్నారు

కాగా, మిజోనిస్టోపోలకు వ్యతిరేకంగా వార్తలు వ్యాపాలు ప్రచురిస్తున్నందుకు ఆయనను,